# భలేమామ

- అవధానుల సుధాకరరావు



నేను భవానీ మెళ్లో తాళి కట్టడం వల్ల- ఘనత వహించిన గోవర్ధన శాస్త్రి గారికి చిన్నల్లుడి నయ్యాను. ఇంకా ఆయనకి ఐదేళ్ళ సర్వీసుంది. అదృష్ట వంతుడు. బాధ్యతలన్నీ తీర్చేసుకుని- చీకు, చింతా లేని జీవితం గడుపు తున్నాడు.

వ్యక్తుల్నీ, వాళ్ళ తీరు తెన్నుల్ని జాగ్రత్తగా గమనించి- మనస్తత్వాలని నిశితంగా పరిశీలించి- తగు విధంగా రచనల్లో ఉపయోగించు కోవడం నా కలవాటు. ఆ దృష్టితో నే మా మామగార్ని ఆర్నెల్లపాటు 'స్టడీ' చేశాను. కథేవిటి:... ఓపికుండాలే గాని, నవలే రాసి పారెయ్యొచ్చు ఆయనగారి గురించి. బహు విచిత్రమయిన స్వభావం ఆయన్ది. ఆయనకి ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు. లోక విరుద్ధంగా- కూతుళ్ళ పట్ల వల్లమాలిన ప్రేమానురాగాలు కురిపిస్తూ, కొడుకుల మీద మండిపడేవాడు. పుత్రులంటే- గోతులు త్రవ్వే వాళ్ళని, విశ్వాస ఘాతకులని ఆయన ఉద్దేశం. మన ఆస్థి పాస్తుల మీద కన్నేసి ఉంచే దొంగలు, స్వార్థపరులు కొడుకులని చీదరించుకుంటూ ఉంటాడు. కూతుళ్ళు ముగ్గురి మీద మమకారం సమానమేనని అందరూ అనుకుంటారు కాని- నా భార్య భవానీ పట్ల తండ్రిగా మరింత ఎక్కువగా స్పందిస్తారని నేను కనిపెట్టాను.

ఎటొచ్చి, మా బావమరుదుల విషయంలోనే ఆయన పోకడ విడ్డూరం గొలుపుతుంది అయితే గుడ్డిలో మెల్లలా- మా పెద్ద బామ్మర్ది సీతారాముడు విషయంలో అప్పుడప్పుడు కాస్త ఉదారంగా వ్యవహరిస్తుంటారు అందుకో కారణం లేకపోలేదు వాడు ఎం ఎస్ సి లో గోల్డ్ మెడల్ సాధించి, సొంతంగా బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగం సంపాదించుకుని, తన కాళ్ళ మీద తను నిలబట్టం వల్ల అప్పుడప్పుడూ పెద్ద కొడుకుని కాస్త వెనకేసు కొస్తుంటాడు పాపం చిన్నవాడే చదువు, సంధ్య లేక- దారిలోపెట్టే నాదుడు కరువై- అల్లరి చిల్లరగా తిరుగుతుంటే- ఆయన కోపంతో రంకెలు వేస్తూ, కక్షతో పళ్ళు నూరుతూ, వాడసలు నా కొడుకే కాదు అంటూ శతృత్వాన్ని ప్రకటించేవాడు

"ఏదో ఒక దారి చూపించండి పాపం '' అని ఎవరన్నా మంచి చెప్పబోతే-

"నాకు సంబంధం లేదండీ గడ్డాలు, మీసాలూ వచ్చాయి- వాడికామాత్రం జ్ఞానం ఉండక్కర్లే ? పోనివ్వండి గాడిదలు కాస్తాడో అడుక్కుతినే బ్రతుకుతాడో- నా కనవసరం '' అనేవాడు ఖరాఖండిగా

* * * * * *

తన మాటని ఎంతమటుకు నిలబెట్టుకుంటాడో తెలీదు కాని- "స్వార్జిత మైన నా యావదాస్తిని- నా ముగ్గురు కూతుళ్ళకి రాసిపారేస్తాను '' అంటూ కొడుకుల్ని తరచూ బెదిరిస్తుంటారు మా మామగారు

బడిపంతులు ఉద్యోగమే అయినా- రాబడికేం లోటు లేకపోవడంతో – ఆయన పరిస్థితి సుసంపన్నంగా వెలిగి పోతోంది

ఆర్థిక విషయాల్లో మా 'మామ' మహా ఘనుడు డబ్బుని సంపాదించడంలో ఆయన కాయనే సాటి ట్యూషన్లు చెప్పడం పరీక్ష పేపర్లు దిద్ది, ఇన్విజిలేషన్ డ్యూటీలు చేసి అబ్బో ఇంకా ఎన్నెన్నో మార్గాల ద్వారా లక్ష్మీదేవి ఆయన వద్దకు ఘల్లు, ఘల్లున నడిచొస్తుంది

మనిషికో పిచ్చి అన్న చందాన, మా మామాజీ క్కూడా ఓ 'పైత్యం' లేకపోలేదు

ఇంటి చుట్టు ముట్టూ ఉన్న బోల్డంత ఖాళీ స్థలంలో- ఎప్పుడూ ఏదో ఒక నిర్మాణపు పనులు నిర్వహించడంలో ఆయనకి గొప్ప సరదా ఎనలేని తృప్తి కూలి జనానికి మహరాజ పోషకుడు

రాజుల సొమ్ము రాళ్ళపాలు అని ఊరికే అనలేదు తన సొంతానికి గాని, పెళ్ళాం, కొడుకులకి గాని ఓ పది రూపాయలు ఖర్చు చెయ్యాలంటే మనసొప్పని పెద్ద మనిషి- 'మెటీరియల్' కి లేబర్ చార్జెస్' కి గాను వెలకి వెలు తగలేసి- . ఇల్లుపీకి పందిరేసిన చందాన వ్యవహరించేవాడు ఇవ్వాళ గొడ్లపాక కట్టించడం రేపు ఆ పశువుల్ని అమ్మి పారేసి, ఆ గొడ్లపాక స్థానంలో ఓ 'స్టోర్ రూం'ని కట్టించడం మరికొన్ని రోజులకి దాన్ని కూలగొట్టించి, ఓ 'ఔట్ హౌస్' లాంటిది నిర్మించడం ఎండాకాలం చల్లగా ఉంటుందని ఓ 'పూరి గుడిసె' ఏర్పాటు చేసుకుని, ఆ మూన్నెళ్ళు కాగానే దాన్ని 'డిమాలిష్' చేయించి- ఆ స్థానంలో మరేదో కట్టిస్తూ ఇలా 'తుగ్లక్' పనులతో తన కష్టార్జితాన్ని పాడు చేస్తూ ఉంటాడు

నేను సతీ, సమేతంగా నెల, రెణ్నెళ్ళకి వెళ్తుంటానా! ప్రతిసారీ కన్ఫ్యూజనే ఏ 'పోర్షన్'లో ఉన్నారో వెదుక్కోవలసిందే

అర్థం కాలేదు కదూ! వాళ్ళది నాలుగు పోర్షన్లుగా విభజించి కట్టబడిన పాతకాలపు ఇల్లు పిల్లి తన పిల్లల్ని మార్చిన తీరుగా- మా మామగారు బుర్రలో పురుగు తొలిచినప్పుడల్లా, కిరాయిల కిచ్చిన మూడు పోర్షన్లు ఏదో ఒకదానిలోకి మారిపోతుంటారు పాపం అద్దెలకుండే వాళ్ళు ఆయన నోటికి వడిసి- తాము కూడా ఆ ఇంట్లో ఉండే నాలుగు పోర్షన్ల చుట్టూ పరిభ్రమిస్తూ ఉండేవారు శీతాకాలంలో దక్షిణం వైపు, ఎండాకాలంలో ఉత్తరం దిక్కుగా ఇలా పిచ్చి నమ్మకాలతో తరచూ 'మకాం' మారుస్తూ ఉంటాడు.

## ప్రతాప్ మళ్లీ పెళ్లి!




ప్రముఖ సినీ నటి మాజీ భర్త, నటుడు ప్రతాప్‌పోతన్ ఇటీవల కేరళ అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. అమలా సత్యనాథ్ అనే ఆ అమ్మాయి కొచ్చిన్‌కు చెందినదట. వీరిచ్చినవిందుకు అనేక మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. రాధిక ఇటీవలే ఒక పారిశ్రామికవేత్తను వివాహం చేసుకున్న విషయం విదితమే. రాధికే చేసుకోగా లేంది నేనెందుకు చేసుకోకూడదనుకుని పోటీగా చేసుకున్నట్టుందీ పెళ్లి.

ఇంకా నయం! అద్దెకుండే వాళ్ళందర్నీ ఖాళీ చేయించి- ఉదయం పూట ఉత్తరం వైపు, మధ్యాహ్నం తూర్పు వైపు.. అంటూ, అన్ని వాటాల్లోనూ మేమే ఉంటామని అన్లేదు

ఆయనకి చపల చిత్తం కూడా ఉంది. ఒకసారి తన 'మోపెడ్'ని అమ్మడానికి నిశ్చయించుకుని, వెయ్యి రూపాయలు అడ్వాన్సు కూడా పుచ్చుకున్నాడు. అంతలో మళ్ళీ బుర్ర తిరిగి- తెల్లారకుండానే పరుగెత్తు కెళ్ళి, "బాబూ? ఇదిగో నీ వెయ్యి రూపాయలు. నా వాహనాన్ని అమ్మదల్చుకోలేదు..." అని, ఎంచక్కా వెళ్ళి పోతుంటే ఆ ఆసామి నిలువు గుడ్లేసుకుని చూశాట్ట.

★ ★ ★ ★




ఆడపిల్లల పెళ్ళి విషయంలో ఎంత విజ్ఞత ప్రదర్శించాడో- కొడుకుల విషయానికొచ్చేసరికి మొక్కుబడిగా వ్యవహరించి చేతులు దులిపేసుకున్నారు మా మామగారు.

"చెవులకి చేటలు కట్టి, ఆడించే పెళ్ళాలు దొరకాలి-ఈ వెధవలకి. చీటికి మాటికి చీపురుకట్ట తిరగేసే కోడళ్ళకి కట్టబెడితేగాని బుద్ధి రాదు- ఈ అడ్డ గాడిదలకి..." అంటూ అందరిముందూ నోరు పారేసుకునేవాడు.

రెండు పెళ్ళిళ్ళూ ఒకే ముహూర్తాన జరిగేయి.

మా సీతా రాముడి భార్య చక్కని చుక్కే. సందేహంలేదు. ఆ పిల్ల తల్లి మాత్రం...? ఆ వైనం మా మామాజీ మాటల్లోనే తిలకించండి.

"...మా పెద్దాడి భార్య అప్సరసే అనుకోండి. వాడి అత్తగారు...? సాక్షాత్తూ అతిలోకసుందరే. 'సినీ స్టార్'లు కూడా దిగదుడుపే. ఇద్దర్నీ నిలబెట్టి చూస్తే అక్క చెల్లెళ్ళనుకో వలసిందే గాని - తల్లీ కూతుళ్ళని ఎంతమాత్రమూ ఊహించలేం. ఆవిడ వయసు - బిలో థర్టీఫైవ్. ఆ 'అందం, నాజూకుతనం, ఓహ్... కవుల భాషలో చెప్పాలంటే పరిపూర్ణంగా వికసించిన తెల్ల కలువలా, అనుక్షణం తాజాగా కన్పిస్తూ..." అంటూ వియ్యపురాలిని వెయ్యింతలుగా పొగిడేవాడు..

ఆ తరువాతనుంచీ చేదైన అనుభవాలు మొదలయ్యాయి. మా మామగారిలో చెడ్డతనం బయటకు రాసాగింది. పెద్ద కోడల్ని అందల మెక్కించడంతో పాటు-తన సహ ధర్మచారిణిని తనే కించపర్చడానికి వెనుదీయలేదు.

"ఒసేయ్ అంట్ల మొహమా? కోడలికి దేభ్యంముండా! సునీత స్నానానికి నీళ్ళు పెట్టు..."అని ఆర్డర్లు వేస్తూ, పరిచర్యలు చేయిస్తూ- విపరీతపు పోకడలో ఉత్తమురాలు, పాతకాలపు మనిషి అయిన మా అత్తగారికి గుండెకోత కలిగించడమే కాదు- ఈ మధ్య చెయి కూడా చేసుకుంటున్నాడని వార్తలందేయి.

పండక్కి, పబ్బానికి సీతారాముడు భార్యతో సహా వేం చేసేవాడట. ఆ ముగ్ధ్రోజులూ మా అత్తగారు- పాపం, ప్రాణాలరచేతిలో పెట్టుకుని గడుపుతుంది. అదేం చోద్యమో వాళ్ళిద్దరూ కూడా మా మామగారి పక్షాన చేరి, ఉన్నవి లేనివి చెప్పి, పుల్లలు పెట్టి ఆ 'మూర్ఖణ్ణి' ఆవిడమీదకు ఉసిగొల్పి ఉసూరుమనేలా హింసింపచేసి-ఆమె ఉసురు పోసుకునేవాళ్ళు.

మా సీతారాముడి భార్యామణి అందాలభరిణ మాత్రమే కాదు. గొప్ప నెరజాణ కూడా. మాటల మనిషైన మా మామగారి కేమాత్రం తీసిపోదు.

"...ఏవండి! కాఫీ ఎలా ఉంది?" అభిప్రాయం అడిగింది.

"ఇద కాఫియా...?" మా మామగారి ప్రశ్నకి అందరూ ఉలిక్కి పడ్డారు. "అంటే...?" సునీత బిక్కముఖం పెట్టింది.

"అవునమ్మా! అమృతాన్ని పట్టుకుని కాఫీ అంటావేం?"

ఆయన వివరణకి సునీత ఉబ్బిపోయింది. నిజానికి ఆ కాఫీ పరమ దరిద్రంగా ఉన్నా - పెద్ద కోడలు స్వహస్తాలతో చేసి పట్టుకొచ్చింది కాబట్టి మా 'మామాశ్రీ'కి అది మహా ప్రసాదం.

★ ★ ★ ★ ★

"ఉత్తరాలేమన్నా వచ్చాయండీ...? అలవాటు ప్రకారం, ఆఫీసు నుండి రాగానే అడిగింది శ్రీమతి.

"ఏమీ రాలేదు కాని- ఓ విచారకర వార్త తెలిసింది..." భారంగా పలికింది నా గొంతు.

"ఏవిటండీ అది...?" ఆదుర్దాగా అడిగింది భవానీ.

"మీ అమ్మగారికి బొత్తిగా ఒంట్లో బాగో లేదట. హాస్పిటల్లో చేర్పించారట." చెప్పాను. భవానీ ముఖంలో విషాదం.

"... మీ చిన్నన్నయ్య ఇవ్వాళ మా ఆఫీసుకొచ్చాడు. సి. పి. ఐ. మహా సభలకని ఈ ఊరొచ్చారట. ఇంటికి రావడానికి టైం లేదని- అక్కడ కలిశాడు నన్ను.

పెద్దకోడలు, వియ్యపురాలు విచ్చేసిన

ప్రత్యేక సందర్భంలో- మీ అమ్మ భోజనంలోకి స్వీట్ ఐటం ఏర్పాటు చెయ్యలేదన్న కోపంతో- అందరి ముందూ ఆవిడ మీద చెయ్యి చేసు కున్నాట్ట- జ్వరంగా ఉందని కూడా చూడకుండా! ఏవ్వేమన్నా అనుకో భవానీ! మీ నాన్న రోజు రోజుకీ "రాజనాల" కంటే భయంకరమైన 'విలన్'లా తయారవుతున్నాడు " అన్నాను

"నిజమేనండీ, ఈ సమస్యకి పరిష్కారం ?" బేలగా ప్రశ్నించింది

"ఉంది దానికి నీ సహకారం అవసరం "

"చెప్పండి ఏం చెయ్యాలో " మెరిసే కళ్ళతో అంది

నా 'ప్లాన్' సమగ్రంగా వివరించి చెప్పానామెకి ఆమె సంతోషంగా-

"ఈ దెబ్బతో మానాన్నకి పట్టిన దెయ్యం వదులుతుంది " అంటూ తన ఆమోదం తెలిపింది

★ ★ ★


"అల్లుడుగారూ! మీ కోపం, అదీ చూస్తుంటే- మీరు మీరేనా? అన్న అనుమానం కలుగుతోంది సంగతేమిటి? అమ్మాయేవన్నా " ఎంతో బాధగా ధ్వనించిన మా మామగారి ఈ ప్రశ్న వెనుక- రెండ్రోజుల నుండి రసవత్తరంగా మేమాడుతున్న 'డ్రామా' దాగుంది లోలోపల నాకూ నరకంగానే ఉంది- నా ప్రాణాధికమైన భవానీ పట్ల దుర్మార్గంగా, క్రూరంగా ప్రవర్తిస్తూ, ఆమెని చెండుకు తింటు న్నందుకు 'శాడిస్టు'లా నటించడానికే నేనింత బాధపడుతున్నానే- మరి. నిజంగా అలా ప్రవర్తించే వాళ్ళకి మనసనేది ఉండదు కాబోలు

"అవును మామగారు! నాకు మీరే ఆదర్శం మీ అడుగు జాడల్లోనే నేను కూడా నడవడానికి నిశ్చయించు కున్నాను " మాటల్లోనే భవానీ అక్కడ ప్రత్యక్షమయింది నేను ఉగ్రరూపంతో ఆమె చెంప ఛెళ్ళుమనిపించి- "ఒసే ఇడియట్! కాఫీ తెమ్మని చెప్తే- తీగ్గా చీపురు పట్టుకుని, ఇల్లు ఊడవడానికి తయారయ్యావా? చంపేస్తాను వెళ్ళి కాఫీ పట్రా " హుంకరిస్తూ, రంకెలు వేశాను గుడ్ల నీరు కక్కుకుంటూ వెళ్ళింది భవానీ

"మావగారూ! ఈ ఆడాళ్ళని 'కంట్రోల్లో' ఉంచాలంటే- వాళ్ళ తప్పు ఉన్నా, లేకున్నా- అప్పుడప్పుడూ ఇలా 'కోటా' తగిలిస్తూ ఉండాలి కదూ!

పెళ్ళాం అంటే ఓ బానిస చెప్పు క్రింద తేళ్ళా అణచి ఉంచాలి ఈ గొప్ప పాఠం మీ దగ్గర్నుంచి నేర్చుకుని, ఆచరణలో పెడుతున్నాను మీ దగ్గర ఇలాంటివే ఇంకా ఎన్నో నేర్చుకుని- మీ అంతటి వాణ్ణి కావాలనే ఉద్దేశంతో వారం రోజులు శలవు పెట్టి మరీ వచ్చాను మామగారు!"

ఆ రాత్రి మా మామగారు భోజనం వద్దన్నారు నేను పరామర్శిస్తూ-



## పరుచూరి ప్రతిభ

ఈనాడు అగ్రశ్రేణి సినీ రచయితల్లో ఒకరయిన పరుచూరి గోపాలకృష్ణ రచన చేసేటప్పుడు— టేబిల్— కుర్చీల్లాంటి పరికరాల్ని అసలు వాడరు బోర్లా పడుకొని— పేడమీదున్న తెల్లకాగితాల మీదనే దృష్టిని కేంద్రీకరించి— చకచకా రాసుకు పోతారు అదే స్పెషల్ స్క్రిప్టు ! అదే ఆయన సెంటిమెంటు కూడా!!

—సాధన

"ఎందుకనండీ? ఆకలిగా లేదా? ఒంట్లో బాగోలేదా?" అడిగేను కనీసం లైటు కూడా వేసుకోకుండా, చీకట్లోనే ఉండిపోయారు కొంత సేపటికి గొంతు పెగుల్చుకుని- "ఎలా సయిస్తుందయ్యా తిండి ! నాకళ్ళెదుటే నువ్వు భవానీ పట్ల కిరాతకంగా ప్రవర్తిస్తుంటే- నట్టింట నా కూతురు పుట్టెడు దుఃఖంతో తిరుగుతుంటే- నన్ను మేకల్లాక తిని, కంటి నిండా నిద్రపొమ్మంటావా చెప్పు?

"బాబూ భాస్కరం! ఈ ఘోరం నేను కళ్ళతో చూడలేను దయచేసి మీరిద్దరూ రేపే వెళ్ళిపోండి " దీనంగా, ఆవేదనగా అన్నారాయన అనుకున్న ప్రయోజనం నెరవేరింది కాబట్టి- నిజం చెప్పేద్దామన్న ఉద్దేశ్యంతో- "క్షమించండి మావగారూ! ఇదంతా కేవలం నాటకం. ' అంటూ, భవానీని పిల్చి- ఆమె చేతే విషయమంతా చెప్పించెను ఆయన ముఖంలో 'రిలీఫ్'తో కూడిన తేట దనం

"అల్లుడూ! కళ్ళు మూసుకుపోయి, గుడ్డిగా ప్రవర్తిస్తున్న నాకు మా బాగా గడ్డి పెట్టావయ్యా!" ఆయన చెప్తుండగానే, మా అత్తగారు కూడా ఏదో పని మీద అక్కడ ప్రత్యక్షమయింది

"కాంతం! నన్ను క్షమించు నిన్ను క్షోభ పెట్టాను నాలాంటి వెధవల దిగజారుడుతనానికి- అసలైన శిక్ష చెప్పు దెబ్బలే " ఆయనకి జ్ఞానోదయమైందని రూఢీ అయ్యాక- మనసుకెంతో హాయిగా అన్పించింది

ఆయన నా రెండు చేతులూ పట్టుకుని- "బాబూ! చిన్నవాడివైనా నీకు చేతులెత్తి మొక్కాలి ఆ రోజు పెళ్ళిలో- కన్యాదానం కోసం నీ కాళ్ళు కడిగేను ఇవ్వాళ నువ్వు చేసిన ఈ మంచి పనికి మరోసారి భక్తితో నీ కాళ్ళు కడిగి, ఆ నీళ్ళు నా నెత్తిన జల్లు కోవాలనుందయ్యా "

ఏదొచ్చినా ఇంతే ఆయన్ని పట్టలేం ప్రతి చిన్న విషయానికి ఇట్టే చలించిపోతాడు అందుకే- ఆయనగార్ని- 'భలేమామ' అని పిలవాలనిపిస్తుంది నాకు

○